క్లుప్తంగా

జూదాలపై అవగాహన ర్యాలీ

దెందులూరు: సంప్రదాయ క్రీడలు నిర్వహించాలని, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని గోపన్నపాలెం గ్రామసర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ అన్నారు. గురువారం గోపన్నపాలెం, మసీదుపాడు గ్రామాల్లో కోడి పందాలు, పేకాటలను అరికట్టాలంటూ ఫ్లెక్సీలు చేతపట్టి అవగాహన ర్యాలీలు నిర్వహించారు. గ్రామ కార్యదర్శి యోహోషువా, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

దెందులూరు: దెందులూరు శివారులో పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేశామని ఎస్సై ఐ.వీర్రాజు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. వారి నుంచి రూ.4500 స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

స్వచ్ఛతే లక్ష్యంగా పని చేయాలి

భీమడోలు: గ్రామాల స్వచ్ఛతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఏలూరు డీపీఓ జీవీకే మల్లికార్జునరావు అన్నారు. గుండుగొలనులో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. చెత్త నుంచి సంపద కేంద్రం ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించారు. కేంద్రం నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చెత్త సేకరణ వివరాలు, నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామ కార్యదర్శి మురళీకృష్ణకు పలు సూచలు చేశారు. సింగిల్ యూజ్ పాలిథిన్ కవర్లు ప్రభుత్వం నిషేధించిందని డీపీఓ అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్‌రాజా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే



సీతంపేట గ్రామస్తుల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి గురువారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు వివిధ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సిఫార్సు చేశారు. సీతంపేట వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్ న్నారు.

యల్లాప్రగడ చిరస్మరణీయుడు

గణపవరం: వైజ్ఞానికరంగంలో విశిష్టసేవలందించి, సమస్త మానవాళి ప్రయోజనాలే ప్రాణంగా ఎన్నో ఆవిష్కరణలు చేసిన డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు చిరస్మరణీయుడని పీఎంపీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నిడమర్తి జయసూర్య అన్నారు. గురువారం యల్లాప్రగడ జయంతి సందర్భంగా గణపవరం పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో యల్లాప్రగడకు నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఎం.సత్యనారాయణమూర్తి, జిల్లా అధ్యక్షుడు ఏఆర్‌కే పరమేశ్వర్లు, మండల కార్యదర్శి శివశ్రీనివాసరావు, కోశాధికారి కె.అప్పారావు పాల్గొన్నారు.

బాదంపూడిలో విచారణ

ఉంగుటూరు: ఉపాధ్యాయుడు, తన తండ్రి వెల్ల శ్రీనివాస్ చనిపోవడంతో కారుణ్య నియామకంలో ఉద్యోగం కల్పించాలని కోరుతూ ఆయన కుమారుడు వెల్ల సతీష్ స్పందనలో ఫిర్యాదు చేశారు. దీంతో జెడ్పీసీఈఓ రవికుమార్ గురువారం బాదంపూడి గ్రామంలో విచారణ నిర్వహించారు. నాచుగుంట చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ ప్రేమానివ్రత, ఈవోపీఆర్డీ షంషుద్దీన్‌లు ఉన్నారు.

సొంతింటి కల్పనే లక్ష్యం

పెదవేగి : ప్రభుత్వ ప్రోత్సాహకాలతో చక్కటి గృహాలను నిర్మించుకోవాలని ఏలూరు ఆర్డీఓ పెంచల కిషోర్ అన్నారు. పెదవేగి మండలం లక్ష్మీపురం పంచాయతీ ఎంఆర్‌సీ కాలనీలోని జగనన్న లే అవుట్‌లోని నూతనంగా నిర్మించుకుంటున్న గృహాలను తహసీల్దార్ ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ సొంతిల్లు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం చేస్తోందని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్, వీఆర్‌ఓలు, సిబ్బంది ఉన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

భీమడోలు: గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వి.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. భీమడోలులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు రోజుల షటిల్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడారు. విన్నర్స్ సుబ్బారావు, సాయి, రన్నర్స్‌గా నిలిచిన లలితాదిత్య, ప్రసాద్‌లను అభినందించారు. ఎస్సై చావా సురేష్‌కుమార్ మాట్లాడుతూ మండల డైమండ్స్ క్లబ్ అధ్యక్షుడు టీవీ ఉమామహేశ్వరరావు, కోశాధికారి పి.సత్యేంద్ర, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్‌కు మెడల్

పెదపాడు: డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఏపూరు గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ టీటీవీ శ్రీకర్ సిల్వర్ మెడల్ సాధించాడు. శ్రీకర్‌ను జెడ్పీటీసీ పద్మశ్రీ, ఎంపీపీ రత్నకుమారి, సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ అభినందించారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉందాం



గణపవరంలో సంక్రాంతి సంబరాల్లో విజేతలతో పోలీసులు, ప్రజాప్రతినిధులు



బహుమతి అందుకుంటున్న వాలీబాల్ విజేత చేబ్రోలు జట్టు



గుండుగొలనులో కబడ్డీ క్రీడాకారులతో అధికారులు, నాయకులు

డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు

గణపవరం: కోడిపందాలు, జూదం వంటి చెడు వ్యసనాల జోలికి పోకుండా సంక్రాంతిని సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని ఏలూరు డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన సంక్రాంతి సంబరాలు–2023 పోటీల్లో విజేతలకు గురువారం రాత్రి బహుమతి ప్రదానం చేశారు. ఈసందర్భంగా సభలో డీఎస్పీ మాట్లాడుతూ కోడిపందేలు, పేకాట, కోతాటలను ప్రభుత్వం నిషేధించిందని, వీటిని అరికట్టేందుకు పోలీసుశాఖ గట్టి ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సీఐ ఎంవీ సుభాష్ మాట్లాడుతూ తొలిరోజు రంగోలి పోటీల్లో మొదటి బహుమతి బి.బేబిచాందిని, రెండో బహుమతి కె.పల్లవి, మూడో బహుమతి సీహెచ్ సునీతరాణి సాధించినట్లు చెప్పారు. వాలీబాల్ టోర్నమెంట్‌లో సంక్రాంతి సంబరాలు ట్రోఫీని జల్లికాకినాడ జట్టు గెలవగా, గణపవరం జట్టు రన్నర్‌గా నిలిచిందన్నారు. విజేతలకు కప్పు, ప్రసంసా పత్రాలను అందజేశారు. ప్రథమ బహుమతి రూ.15 వేలు, రెండో బహుమతి రూ.10వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము, సర్పంచ్ మూర అలంకారం, ఎస్సైలు వి.వెంకటేశ్వరరావు, గుర్రయ్య, స్వామి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నిర్మలకుమారి, పార్టీ గణపవరం మండల ఇన్‌చార్జి పుప్పాల చినబాబు, పార్టీ మండల కన్వీనర్ దండు రాము, నాయకులు కాకర్ల శ్రీను, తోటశ్రీను, రొంగల శ్రీను, గాదిరాజు అబ్బాస్, దేగల కొండయ్య పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత చేబ్రోలు జట్టు

ఉంగుటూరు: క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఏలూరు డీఎస్పీ పైడేశ్వరరావు అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం నారాయణపురం బాపిరాజు స్టేడియంలో బుధ, గురువారాల్లో నిర్వహించిన వాలీబాల పోటీలలో విజేతగా నిలిచిన చేబ్రోలు జట్టుకు రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన నారాయణపురం జట్టుకు రూ.5 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన ఉంగుటూరు జట్టుకు రూ.2,500 డీఎస్పీ అందజేశారు. ఈ పోటీల్లో ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఎస్సై కె.స్వామి, సమాత గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అధ్యక్షుడు పాతూరి శ్రీనివాసరాజు, ఉపసర్పంచ్ అడపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంతోషాలను వెదజల్లాలి

భీమడోలు: సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా సంతోషాలను వెదజల్లాలని సీఐ వి.వెంకటేశ్వరరావు అన్నారు. గుండుగొలనులో పోలీస్ శాఖ, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణ రాజు సహకారంతో ఏర్పాటుచేసిన కబడ్డీ పోటీలను గురువారం ద్వారకాతిరుమల శ్రీవారి దేవస్థానం పాలకవర్గం సభ్యుడు చిలువూరి సత్యనారాయణరాజు ప్రారంభించారు. క్రీడాస్ఫూర్తిని చాటాలని కబడ్డీ క్రీడాకారులకు సీఐ వి.వెంకటేశ్వరరావు, ఎస్సై చావా సురేష్‌కుమార్‌లు సూచించారు. సంక్రాంతి మూడు రోజులను కుటుంబ సమ్మేతంగా ఆనందోత్సాహలతో గడపాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే భవిష్యత్తుకు ఆగాధం ఏర్పడుతుందన్నారు. ముదుండి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ఈనెల 13న మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు గొటికల మురళీ, జహీర్, నల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గోపాలకృష్ణయ్య సేవలు చిరస్మరణీయం



గోపాలకృష్ణయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కుమారుడు గణపతి తదితరులు

భీమడోలు: భీమడోలు సర్పంచ్‌గా 27 ఏళ్ల పని చేసి మచ్చలేని నాయకుడిగా ప్రజలందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మంచెం గోపాలకృష్ణయ్య సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. గురువారం సాయంత్రం భీమ డోలు పంచాయతీలో గోపాలకృష్ణయ్య విగ్రహాన్ని ఆయన కుమార్లు మంచెం శ్రీరామచంద్రమూర్తి, గణపతి ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు ఈతకోట సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. గోపాలకృష్ణయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, కమిటీ నిర్వాహకులు వణుకూరి మురళీ, జి.వెంకట్రావు, ఈతకోట నాగనభూషణం, బొమ్ము గాంధీ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



భీమడోలు శాఖా గ్రంథాలయంలో వివేకానందునికి నివాళులర్పిస్తున్న దృశ్యం



పోలసానిపల్లిలో భోగిమంట వేసిన యువత



గోపన్నపాలెం ఉన్నత పాఠశాలలో రంగవల్లులు వేస్తున్న విద్యార్థినులు

భీమడోలు: సంక్రాంతి సంబరాలను ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు, స్వామి వివేకానందుని జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వివేకానందుని చిత్రపటానికి అభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మల ఉమామహేశ్వరరావు, సత్యం ఫౌండేషన్ అధినేత బాలనాగు విజయసారధి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానందుని ఆశయాలను వివరించారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు రంగ వల్లులు, పాటలు, నృత్యాలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందించారు. పోలసానిపల్లి జూనియర్ కళాశాలలో యువతీ యువకులు భోగమంటలు వేశారు. వివిధ పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఉదయ్‌కిరణ్, ఫణి, వెంకటేశ్వరరావు, పెద్దలు పీవీ రాఘవులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

దెందులూరు: మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. గోపన్నపాలెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం స్వర్ణలత, తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాలలో 8,9,10 తరగతి విద్యార్థినులు 150 ముగ్గులు వేశారు.

బరులను ధ్వంసం చేసిన పోలీసులు



కూచింపూడిలో కోడిపందేల బరిని ధ్వంసం చేస్తున్న అధికారులు

పెదవేగి : మండలంలోని కూచింపూడి గ్రామంలో కోడిపందేల బరులను తహసీల్దార్ ఎస్.నాగరాజు, ఎస్సై లక్ష్మణ్ తమ సిబ్బంది గురువారం ధ్వంసం చేశారు. కోడిపందెలు, పేకాటలు నిర్వహిస్తే ఎంతటి వారినైనా చట్ట పరంగా చర్యలు చేపడతామని వారు హెచ్చరించారు.

గణపవరం మండలంలో..

గణపవరం: సంక్రాంతికి కోడిపందేలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వేముల వెంకటేశ్వరరావు హెచ్చరించారు. గురువారం గణపవరం మండలం పిప్పర, కేశవరం, మొయ్యేరు తదితర గ్రామాల్లో కోడిపందేలకు సిద్ధం చేసిన బరులను ట్రాక్టరుతో దున్నేశారు. ఫెన్సింగ్‌ను తొలగించారు. బరులకు స్థలాలు ఇచ్చిన యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కోడిపందేలు నిర్వహించినా, ప్రోత్సహించినా చర్యలు

నిడమర్రు: సంక్రాంతి నేపథ్యంలో కోడి పందేలు ఆడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని తహసీల్దారు బి.సాయిరాజు హెచ్చరించారు. గురువారం మండల జాయింట్ యాక్షన్ టీమ్ సభ్యులు మందలపర్రు, పెదనింద్రకొలను, బువ్వనపల్లి, చానమిల్లి, మందలపర్రు గ్రామాల్లో కోడిపందేలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్న బరుల్లో హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కె.గుర్రయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ఉన్నారు.

ఉంగుటూరు మండలంలో..

ఉంగుటూరు: మండలంలో ఐదు కోడిపందేల బరులను గుర్తించి తొలగించినట్టు తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. గురువారం ఉంగుటూరు, నారాయణపురం, చేబ్రోలు, వెల్లమిల్లి, బాదంపూడి గ్రామాల్లో ఆయన పర్యటించారు. బరుల వద్ద సిమెంట్ స్తంభాలను తలగించారు. చేబ్రోలు పోలీసులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగన్ లక్ష్యం



అప్పనవీడులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదపాడు : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలం అప్పనవీడులో గురువారం సాయంత్రం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి ప్రజకు అందుతోన్న పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరెంట్ బిల్లులు ఎక్కువ రావడం, ఇన్‌కం ట్యాక్స్ పేరుతో పింఛన్లు ఇవ్వలేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రోడ్డు, డ్రెయినేజీలను నిర్మించాలని కోరారు. వీటిపై ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రామంలో సుమారు రూ.10 కోట్లకు పైగా నిధులతో రహదారులు, డ్రెయిన్ల నిర్మాణం, వివిధ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, ఎంపీటీసీ బుద్దే రామసీత, నాయకులు సంబంగి శ్రావణ్‌కుమార్, ఏపూరు గ్రామ సర్పంచ్ రామకృష్ణ, బెజవాడ శేఖర్ ఎంపీడీఓ ఎస్ నిర్మలజ్యోతి, తహసీల్దార్ జి.విజయకుమార్ రాజు, ఏపీఎం దాసరి సుమలత తదితరులు పాల్గొన్నారు.

సేవాతత్పరుడు సత్యనారాయణ

పెదపాడు: నాయుడుగూడెం మాజీ సర్పంచ్ అక్కినేని సత్యనారాయణ (మిల్లు సత్యం) ధన్యజీవి, సేవాతత్పరులని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మంతెన సీతారాం కొనియాడారు. పెదపాడు మండలం నాయుడుగూడెం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేత అక్కినేని సతీష్ తండ్రి సత్యనారాయణ సంస్మరణ సభ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కె.శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్టు ద్వారా గ్రామంలో అక్కినేని శ్రీవల్లి స్మారక గ్రంథాలయం గురువారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో సీతారాం మాట్లాడుతూ సత్యనారాయణ కమ్యూనిస్టు అభిమాని అని, నర్రా ఆంజనేయులు ట్రస్టును నిర్వహించి ట్రస్టుకు 4.68ఎకరాల భూమిని ఉదారంగా అందించారని గుర్తుచేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ సత్యనారాయణ భౌతిక ఖాయాన్ని ఆశ్రం మెడికల్ కళాశాలకు ఇవ్వడం ఆదర్శనీయమన్నారు. ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహరావు, వేములపల్లి శ్రీనివాసరావు, కొమ్మన లక్ష్మణరావు, వేములపల్లి సత్యన్నారాయణ, అక్కినేని సతీష్, అక్కినేని సీతారామ్ ప్రసాద్, సీపీఎం నాయకులు మావూరి శ్రీనివాసరావు, పిల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే పేదరికంపై విజయం



సాయికుమార్, తల్లిదండ్రులను సత్కరిస్తున్న రాజీలు, గంగాధరరావు

భీమడోలు: పేదరికాన్ని విద్య జయిస్తుందని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రామిశెట్టి గంగాధరరావు, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ కందులపాటి రాజీలు అన్నారు. పూళ్ల శ్రీతోట వెంకట్రామయ్య మెమోరియల్ శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రామానికి చెందిన కొల్లి సాయికుమార్‌కు ప్రతిభ పురస్కారం కింద రూ.25 వేలు, భీమడోలుకు చెందిన ఎంటెక్ విద్యార్థి ఉడతల లక్ష్మీనరసింహారావుకి ఫీజు నిమిత్తం రూ.22 వేలు చెక్కులను అందజేశారు. మండల అధ్యక్షుడు పచ్చా వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గంగాధరరావు, రాజీలు మాట్లాడుతూ ఉన్నత స్థితికి చేరుకున్న వారంతా పేదల విద్యార్థులకు సహకరించాలని సూచించారు. తొలుత గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కొల్లి సాయికుమార్‌కు జ్ఞాపికను అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల చైర్మన్ గుల్ల నూకరాజు, ఉపాధ్యక్షుడు వట్టి సుగుణాకరరావు, ఈసీ సభ్యుడు చిన్నారావు, ఉన్నమట్ల సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ పులిచర్ల వెంకటకృష్ణారావు, పెద్దలు పుప్పాల రామ్మోహనరావు, గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్, వార్డు సభ్యులు యాసా వెంకట్రామయ్య, దాసం మంగయ్య, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వివేకానందుని జీవితం స్ఫూర్తిదాయకం



వివేకానందుని జయంతి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



భీమడోలులో వివేకానందుని విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



కైకరంలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

భీమడోలు: భారతదేశ ఆణిముత్యం, యువతకు స్ఫూర్తిదాత వివేకానందుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగా అన్నారు. భీమడోలులో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని 161వ జయంతిని పురస్కరించుకుని గురువారం జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యూత్ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నేత సుతాపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానందుని విగ్రహాన్ని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సోదరుడు కార్తీక్ ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత జెడ్పీటీసీ భవానీ రంగా, మండల సర్పంచుల చాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్, మండల ఇన్‌చార్జి పుప్పాల కార్తీక్, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్‌లు జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎస్సై చావా సురేష్‌కుమార్, పార్టీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల సాగు సలహా సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రావిపాటి సత్యశ్రీనివాస్, జిల్లా యూత్ కార్యదర్శి మద్దుల రాజా, నాయకులు మద్దాల అప్పారావు, కె.భాస్కరరావు, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

వివేకానందుని బోధనలు యువతకు స్ఫూర్తి

గణపవరం: వివేకానందుని బోధనలు యువతకు స్ఫూర్తి అని స్థానిక ప్రభుత్వ డిగ్రీకాలేజీ ప్రిన్సిపాల్ పి.నిర్మలకుమారి, రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్ ఆర్‌వీఎస్‌రాజు అన్నారు. గురువారం వివేకానందుని జయంతి సందర్భంగా డిగ్రీ కాలేజీలోయువజన దినోత్సవం నిర్వహించారు. ఉత్తమప్రతిభ కనబర్చిన విద్యార్థికి ఫౌండేషన్ తరఫున నగదు బహుమతి, ప్రసంసాపత్రం అందజేశారు. ప్రిన్సిపాల్ నిర్మలకుమారి మాట్లాడుతూ యువత వివేకానందుని బోధనలు ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.మధురాజు, న్యాక్ కోఆర్డినేటర్ టి.అక్కిరాజు, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ కె.స్వరూపరాణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డీవీవీ చిన సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

నారాయణపురం హైస్కూల్లో..

ఉంగుటూరు : వివేకానందుని బోధనలు యువతను మంచి మార్గం వైపు నడిపిస్తాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీరాణి అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం నారాయణపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో వివేకానందుని విగ్రహం వద్ద ఆయన జయంతి కార్యక్రమం నిర్వహించారు. అడపా శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

● కైకరం ప్రాథమిక పాఠశాలలో దేశభక్తి గీతాలు, తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని వక్తలు ఆకాంక్షించారు. గేశభక్తిగీతాలపానలో పూర్ణిమ, చండీప్రియ, గుబ్బల గౌతరమ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానా లు, హాజరు విభాగంలో గణశ్రీ, గాలంకి రిషికుమార్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. సాయి యువసేన పూర్వ అధ్యక్షుడు జేఎంపీ స్వామి పాల్గొన్నారు.

రంగవల్లులతో ఎన్నో ప్రయోజనాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): తెలుగు వాకిట పెట్టే రంగవల్లులతో (ముగ్గులు) ఎన్నో ప్రయోజనాలు ఉన్నా యని హిందూ యువజన సంఘం యాజమాన్య కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు అన్నారు. హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు, స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం గురువారం స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు మరో ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సోమలింగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగువారి సంప్రదాయ పండుగల్లో సంక్రాంతి పెద్ద పండుగని మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించడానికి హిందూ యువజన సంఘం ఎప్పుడూ ముందుంటుందన్నారు. వాకిలిలో ముగ్గులు వేయ డం ద్వారా ఇంటిలోకి క్రిమికీటకాలు ప్రవేశించవని, మహిళలకు శారీరక వ్యాయామం ముగ్గులు వేసే రూపంలో దొరుకుతుందన్నారు. ప్రధాన కార్యదర్శి కేవీ సత్యనారాయణ, కార్యనిర్వాహక కమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, కార్యనిర్వాహక కమిటీ సహాయ కార్యదర్శి కేబీ రావు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవన్నారు. వైఎంహెచ్‌ఏ ప్రతినిధులు ఇరదల ముద్దుకృష్ణ, వేమా కోటేశ్వరరావు, కానాల బాలవెంకట రమేష్, ఎల్.వెంకటేశ్వరరావు, గాదంశెట్టి శ్రీనివాసరావు, శలా కోటి వీరయ్య, వేణుగోపాల్ లునాని, ఎం.సూర్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

గురుకులంలో క్యాంప్ ఫైర్ సందడి



క్యాంప్ ఫైర్‌లో క్రీడాకారులు

పెదవేగి : రెండు రోజులుగా క్రీడల్లో బిజీబిజీగా ఉన్న క్రీడాకారులకు క్యాంప్‌ఫైర్ మంచి జోష్ నింపిందని స్పోర్ట్స్ స్కూల్ పీడీ, రాష్ట్ర ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కె.జయరాజు అన్నారు. పెదవేగి డాక్టర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తోన్న ఎస్‌జీఎఫ్ పోటీల్లో.. బేస్ బాల్‌లో బాలుర విభాగంలో సెమీ ఫైనల్స్‌కు పశ్చిమగోదావరి, ప్రకాశం, గుంటూరు, తూర్పు గోదావరి జిల్లాల క్రీడాకారులు రాగా, బాలికలు విభాగంలో పశ్చిమ, కృష్ణ, గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాల క్రీడాకారులు చేరారు. టెన్నికాయిడ్‌లో ఫైనల్స్‌కు బాలుర విభాగంలో తూర్పు, పశ్చిమగోదావరి ఇద్దరు వచ్చారని కో ఆర్డినేటర్ జయరాజు తెలిపారు. గురువారం రాత్రి క్యాంప్ ఫైర్ నిర్వహించినట్లు చెప్పారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
దెందులూరు, ఉంగుటూరు
9912220559
90102 23729
Office mail : tpgadvt@gmail.com